"అమ్మా- మాదాకోలం తల్లీ"

ప్రేవులు చించుకుని బయటపడ్డ కేకలో ఆర్తి, ఆకలి మిళితమై వున్నాయి. అప్పటికది మూడో కేక.

అన్నంలో మజ్జిగ కలుపుకుంటున్న సదానందానికి ఎందుకో సయించ లేదు. "అడుక్కోడానికి సమయం, సందర్భం లేకుండా పోతున్నాయి" విసుక్కుంది జయంతి. సదానందం కంచంలో చెయ్యి కడుక్కుని లేచిపోయాడు.

"అదేం, ఎందుకలా లేచిపోయారు?"

జవాబు చెప్పలేదతను. భోజనం చేస్తునప్పుడు ఆకలి కేకలు, పిల్లల ఏడుపులు



# వెండిపట్టీ

కన్నేపల్లి చలమయ్యశాస్త్రి

భరించలేడతను. చిన్నప్పట్నుండి అతని తరహా అంతే!

వాకిట్లో బిచ్చగాడు గేటు నానుకుని నిలబడి ఇంటి తలుపులకేసి ఆశగా చూస్తూ అరుస్తూనే వున్నాడు.

సదానందం బిచ్చగాడి జోలెలో పది పైసలు వేసేడు. అయినా వాడింకా అక్కడే తచ్చాడుతున్నాడు.

"సలి ఎవుకల్ని కొరికేత్తున్నాదయ్యా! దరమ ప్రెబువులు, దయతల్లి పాత చొక్కా ఇప్పించండి బాబయ్యా-" బిచ్చగాడి గొంతు వణుకుతోంది.

అప్పుడు సదానందం తేరిపార చూసేడు వాడ్ని.

ఎండిపోయిన ముళ్లకంపలా, కదలి వచ్చిన మానవ కంకాళంలా, వ్యవస్థ చీకి పారేసిన మావిడి టెంకలా, సాలీడు గూటిలో చావుతో పోరాటం సల్పుతున్న కీటకంలా- దయనీయంగా వున్నాడు.

"ఉండు, ఇప్పుడే వస్తాను..." ఇంట్లోకి నడిచేడు సదానందం.

పాత బట్టల డబ్బాలో పనికిరాని బట్టల్ని బయటకు తీసేడు. అందులోంచి చంకల దిగువ చిరిగిన పాత గళ్ల చొక్కా చేత్తో పట్టుకుని బయటకు నడిచేడు.

భర్త వెనుకే నడిచింది జయంతి.

చొక్కా తీసుకుంటూ కృతజ్ఞతతో వాడు చూసిన చూపు సదానందాన్ని చల్లగా స్పృశించినట్టయింది.

"పిల్ల పాపల్తో సల్లగా వుండాలి బాబయ్యా-" దీవించి కనుమరుగయ్యేడు.

"స్టీలు సామాన్ల వాడు రేపో, మాపో వస్తే గిన్నెలు కొందామనుకున్నాను" నిష్ఠూరంగా అంది జయంతి.

"పోనీ లెద్దూ! అసలే మార్గశిరమాసం- అందునా ముసలివాడు. చలికి ఏ రోడ్డు మీదో గుటుక్కుమంటాడేమో"

జయంతి నిరసనగా లోనికి నడిచింది.

సాయంత్రం ఆఫీసు నుండి సదానందం తిరిగి వచ్చేసరికి రుసరుస లాడుతూ కన్పించింది జయంతి.

"ఎందుకలా వున్నావు?" ఆత్రుతగా అడిగేడు.

జవాబుగా అతని చేతిలో ఉత్తరం వుంచింది.

అది— జగన్నాథం బాబాయి రాసిన ఉత్తరం.

కొడుక్కి విశాఖ పాలిటెక్నిక్‌లో సీటొచ్చిందని, తన ఆర్థిక పరిస్థితి బాగులేనందున హాస్టల్‌లో వుంచి చదివించలేనని, వీలైతే తన వద్ద వుంచుకోమని అభ్యర్థన.

"లేనిపోని లంపటాలు తగిలించుకుంటే ఊరుకునేది లేదు. ఒక్కసారి ఒప్పుకుంటే మూడేళ్ల వరకూ తప్పించుకోలేం. మీకసలే మొహమాటం ఎక్కువ. ఊరందరికీ చాకిరీ చేయలేక నేచావాలి మధ్యలో. మీ బాబాయి గార్కి కుదరదని ఉత్తరం రాసి పడెయ్యండి.

సదానందం ఆ ఉత్తరాన్ని మడిచి జేబులో పెట్టుకున్నాడు. జయంతి చెప్పినంత సులభంగా ఉత్తరం వ్రాసి పడెయ్యడానికి కుదరదు.

ఇవాల్టి తన జీవితం- బాబాయి ప్రసాదించిన భిక్ష.

తనకి డిగ్రీలో సీటొచ్చినప్పుడు చదివించడానికి తండ్రి మొగ్గు చూపలేదు. ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహకరంగాలేదు. కళ్ల నీళ్లు నింపుకున్న తనకి బాబాయే ధైర్యం చెప్పేడు, బాసటగా నిలిచేడు. తండ్రిని ఒప్పించి తనని కాలేజీలో చేర్పించేడు. అడపాతడపా- తన ఫీజులకీ, పుస్తకాలకీ డబ్బు సర్దుబాటు చేసేవాడు. ఇచ్చిన దానికెప్పుడూ లెక్క రాసుకోలేదు. బాబాయి సహాయం చేయకపోతే తన చదువు స్కూల్ ఫైనల్‌తోనే ఆగిపోయి వుండేది. తనెక్కడో గుమాస్తాగా చాలీచాలని జీవితంలో కొట్టుకు పోయేవాడు.

ఈ రోజు బాబాయి పరిస్థితి బాగులేదు. వాసుని చదివించడానికి తన సహాయాన్ని

జయంతి ఉరుకులు పరుగులతో గేటుదాటి కాలువలోకి కూతురు చూపించిన వైపుగా వంగి చూసింది. నల్లగా, చిక్కగా పేరుకున్న మురికి ముక్కు బద్దలయ్యే కంపు... వెండి పట్టీని మింగి ఏమీ ఎరుగని నంగనాచిలా వుంది. అస్తవ్యస్తపు ఆర్థిక వ్యవస్థ కుళ్ళు కాలువ అయితే, దిగజారిన మానవత్వం వెండి పట్టీ కాదా??

అడగడానికి బాబాయి ఎంత మధనపడి వుంటాడో, ఎన్ని రాత్రులు నిద్రకి దూరమై వుంటాడో వూహాకందని విషయం కాదు.

కానీ జయంతి??

అందరి ఆడాళ్ళలానే తనూ- తన సంసారమనే అతి చిన్న పరిధిలో ఇమిడిపోయిన నత్తగుల్ల.

ఏం చేయాలో తోచలేదతనికి.

గేటు తోసుకుని ఏడుస్తూ లోపలి కొస్తోంది ఇల; తొమ్మిదేళ్ల తన ముద్దుల కూతురు.

ఆ ఏడుపుకి జయంతి ఇంట్లోంచి వచ్చింది.

"ఏమయిందమ్మా- ఎందుకేడుస్తున్నావు?"

"నా వెండి పట్టీ కాలువలో పడిపోయింది- అదిగో, అక్కడ" ఏడుపు మధ్య గేటుకేసి చూపింది ఇల.

జయంతి ఉరుకు పరుగులతో గేటుదాటి కాలువలోకి తొంగి చూసింది. కాలువలో నీరు నల్లగా, చిక్కగా పేరుకుంది. ముక్కు బద్దలు కొట్టే మురికి కంపు. పట్టీకి త్రోవిచ్చి ఝుమ్మంటూ ఎగుర్తున్న దోమలగుంపు. వెండి పట్టీని మింగి ఏమీ ఎరుగని నంగనాచిలా కాలువ అలానే నిల్చివుంది.

"ఎవరినైనా పిలిపించి పట్టీ తీయించండి..." ఆర్డరు జారీ చేసింది జయంతి.

## మంచి దొంగలు



లక్నోలో ఇటీవల ఒక విచిత్రమైన దొంగతనం జరిగింది.

లక్నో పరిధిలోని ధామాపూర్ అనే గ్రామంలో ఒక 'ఐ' బ్యాంక్‌ను దోచుకోవటానికి ఇద్దరు దొంగలు ప్రయత్నించారు. 'ఐ' బ్యాంకు అని చూసి బ్యాంక్ అంటే డబ్బులుంటాయనే భావనతో వాళ్ళు దోపిడీకి వెళ్ళారు.

బ్యాంక్ మేనేజర్ శ్రీ హెచ్.సి.అత్రేను బ్యాంకులో వున్న డబ్బంతా ఇవ్వమని బెదిరించారు. అయితే మేనేజర్ ఏమాత్రం భయపడకుండా 'ఐ' బ్యాంకులో డబ్బులుండవని, గుడ్డివాళ్ళకు అమర్చటానికి కనుగుడ్లు వుంటాయని తెలిపాడు. ఆ మాటలు విని వారిరువురు చాలా బాధపడ్డారు. వాళ్ళిద్దరు తమ కండ్లను కూడా దానం చేయుడానికి అంగీకరించి సంబంధిత పత్రాలపై సంతకాలు చేశారు.

—జి.రమ

సదానందం రోడ్డు మీదికి వచ్చి నిల్చున్నాడు. అయిదో, పదో ఇచ్చి రాత్రిలోగా పట్టీ ఎవరిచేతనైనా తీయించాలి. లేకపోతే, వంద రూపాయిలు గోవిందా!!

జయంతి దృష్టి వీధి చివర మర్రిచెట్టు దిగువ సేద తీర్చుకుంటున్న బిచ్చగాడిపై పడింది. ఉదయం భర్త దానం చేసిన గళ్ల చొక్కా తొడుక్కున్నాడు.

"వాడిని పిలవండి- పట్టీ తీస్తాడు."

"వాడసలే ముసలి వాడు. కాలువలోకి దిగి వెతగ్గలడో, లేదో?"

"అప్పనంగా చొక్కా కట్ట బెట్టేరు. ఆపాటి సాయం చేయకపోడు. వెళ్ళి పిలుచుకురండి-" గదమాయించింది జయంతి.

సదానందం బిచ్చగాడికి విషయం చెప్పి తీసుకొచ్చేడు. ఏడుస్తున్న ఇలను లాలనగా చూసి, "ఏడవకు తల్లీ- నీ పట్టీ తీసుకొస్తా" నంటూ చొక్కా విప్పి, దాన్ని గేటు దగ్గర పదిలపర్చి, పంచె మోకాలి మీదికి ఎత్తికట్టి అంచులు పట్టుకుని నెమ్మదిగా కాలువలోకి దిగేడు బిచ్చగాడు.

దోమలు వాడిపై దాడి చేస్తున్నా, నాగరికత విసర్జించిన మురికి వాడ్ని చుట్టేస్తున్నా, శక్తిహీనమైన శరీరం ఎదురు తిరుగుతున్నా- వాడు వెతుకుతూనే వున్నాడు.

ఉదయం చింకి చొక్కా తీసుకున్న కృతజ్ఞత వాడిలో ఇంకా ఇగిరిపోలేదు. సదానందానికి చెళ్లున లెంపకాయ కొట్టినట్టయింది.

కుళ్ళు కాలువ అస్తవ్యస్తమైన ఆర్థిక వ్యవస్థలానూ, జారిపడ్డ వెండిపట్టీ దిగజారిన మానవత్వపు విలువల్లానూ, చింకి చొక్కా వ్యవస్థ కెదురు తిరిగే ఎర్ర జెండాలానూ అన్పించింది.

కాలువలోకి ఏకాగ్రతగా చూస్తున్న జయంతికి విన్పించేలా గట్టిగా అరిచేడతను.

"వాసుని పంపించమని బాబాయికి ఉత్తరం రాసి పడేస్తాను. వాడు ఇక్కడే చదువుకుంటాడు. నా మాటకు ఎదురు చెప్పకు జయా-!"

*

## ఉల్లి చేసే మేలు తల్లి కూడా చేయదు!

వెల్లుల్లిని తెలియనివారుండరు. దీనికి "లహసున్" అని హిందీలోను "ఉల్లి పూండు" అని తమిళంలోను ARLIC అని ఆంగ్లంలోను పేరు.

వెల్లుల్లి రసం గుండె జబ్బులు, చాలా కాలంగా బాధించే జ్వరం, కడుపునొప్పి, మలబంధం, కడుపులో గడ్డ, అరుచి, దగ్గు, శరీరంలో వాపు, మూల వ్యాధి (పైల్సు), చర్మ రోగాలు, అజీర్ణం, కడుపులో క్రిములు, శరీరంలో నొప్పులు, ఉబ్బసం మొదలగు రోగాలను పోగొడుతుందనీ, మగతనాన్ని పెంచుతుందనీ, మేధస్సు, కంఠస్వరం శరీర వర్ణం, కండ్లు వీనికి మేలు చేస్తుందనీ, విరిగిన ఎముక త్వరగా అతుకునట్టు చేస్తుందనీ శస్త్ర చికిత్సా పితామహుడు శ్రీ సుశ్రుతాచార్యులు తన సుశ్రుత సంహితలో తెలిపారు.

రోజూ వెల్లుల్లిని సేవించే స్త్రీకి యౌవ్వనం చెడదనీ, వక్షోజాలు జారిపోవనీ, రూపం చెక్కుచెదరదనీ, ఈ స్త్రీకి కలిగే సంతానం మంచిబలం కలిగిందిగాను, మేధాశక్తి, దీర్ఘాయుష్షు, అందం ఇవి కలిగినదిగాను వుంటుందని బాలలకు మాత్రమే చికిత్సను తెలిపే గ్రంధమైన "కాశ్యప సంహిత" అనే గ్రంథంలో ఈ విధంగా తెలుపబడింది-

న పతంతిస్తనాః స్త్రీణాం
నిత్యం లశున సేవనాత్
నరూపం భ్రశ్యతే తాసాం
దృఢమేధావి దీర్ఘాయు-
దర్శనీయ ప్రజాభవేత్

వెల్లుల్లి రసం- ఉబ్బసం, బాలలకు వచ్చు కోరింత దగ్గు, గుండె జబ్బులు, తొడ నుంచి పాదం వరకు వుండే నొప్పితో గూడిన "సయాటికా" అనే వ్యాధి, టాన్సిల్స్ పడిశం వీనిలో మేలు చేస్తుందని ఇటీవలి పరిశోధనలో గూడా గుర్తించబడింది.

వెల్లుల్లిని బాగా వాడే బాలింతకు చనుబాలు సమృద్ధిగా వుంటుంది. వెల్లుల్లి రసం, నువ్వుల నూనె సమంగా చేర్చి నూనె మిగులునట్టు కాచి వడబోసిన నూనెను చెవిలో రెండు మూడు చుక్కలు వేస్తే చెవి నొప్పి, చెవి సరిగా వినబడకపోవడం గుణమౌతుంది.

ఈ విధంగా ఉల్లికి ఇన్ని గుణాలుండబట్టే "ఉల్లి చేసే మేలు తల్లి గూడా చేయదు" అను నానుడి వచ్చింది కాబోలు!

— ఆయుర్వేద శిరోమణి రాజరాజేశ్వరశర్మ

